గోలకొండ పత్రిక

103562

[illegible]తి [illegible]థవారము [illegible]వారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరా[illegible]దు—దక్కన్. | REGISTERED No. M. 218[illegible]

[illegible]టము [illegible] } ప్రభవ సంవత్సర ఫాల్గుణ శు॥ [illegible] శనివారము (3 మార్చి ౧౯౨[illegible]) { సంచిక [illegible]

లెనిన్

రష్యా విప్లవోద్యమ నాయకుడు

రష్యాలో బోల్షివిజమునకు ప్రధాన కారకుడు లెనిన్ మహాశయుడు ౧౮౭౦ సం॥ ఏప్రిల్ మాస[illegible] సింబిర్స్కు పట్టణమున జన్మించెను. ఆతని తండ్రి [illegible] ప్రధాన విద్యాధికారిగా నుండెను. [illegible] సం॥ న లెనిన్ సింబిర్స్కు హైస్కూలులో [illegible] బంగారు పతకము కూడ బహు[illegible]

ఆ సంవత్సరము [illegible] లెనిన్ [illegible] కష్టములు ప్రాప్తించుట [illegible] విశ్వవిద్యాలయములో విద్య [illegible]

[illegible]

విద్యార్థుల ప్రవేశ[illegible] [illegible] [illegible]

[illegible] సంఘములతో [illegible]

రష్యా[illegible] లెనిన్ కార్మిక [illegible] స్థానిక కార్మిక [illegible]

[illegible]

[illegible] రష్యాయందలి [illegible] కార్మిక స్వాతంత్ర్య సంఘముల [illegible] పత్రికను [illegible] చేసెను.

౧౯౦౩ సం॥ న [illegible] జరిగెను. [illegible] బోల్షివిక్కులను [illegible] తీవ్రము [illegible]

లెనిన్ బోల్షివిక్కులకు నాయకుడు [illegible]

[illegible]

[illegible] మలోని వివాహసంస్కరణ [illegible] ఇచ్చుటనే తెండు అంతర్జాతీయ సోషలిస్టు (సమిష్టివాదుల) సభ లండను ఒక [illegible] ఇంకొకటి [illegible] టున్నా. ఆ [illegible] లో ప్రాముఖ్యత్వమును వహించు [illegible] అంతర్జాతీయ [illegible] గా పరిణమింప [illegible] గావించి యుండెను.

[illegible] మాసములో అతను [illegible] గారు పట్టి [illegible] బ్రాంతియ [illegible] కాని [illegible] సంస్కరణము [illegible] అవాగ [illegible] నియు [illegible] మై [illegible] తీరు [illegible] కలిగియుండెను [illegible] అప్పటికి [illegible] చెప్పుటకు [illegible] ప్రధానత్వము [illegible] ప్రభుత్వము వారు [illegible] అతను [illegible] నా [illegible].

[illegible] మాసమున అతను [illegible] గారు [illegible] [illegible] ప్రధానుల [illegible] ప్రభుత్వమును [illegible] చేతులలో [illegible] గారు పట్టి

మునకు వచ్చి [illegible] విప్లవమునకు నాయకత్వమును వహించెను. కొమకాస్కీ ప్రభుత్వమును పడగొట్టిన [illegible] సోవియటు [illegible] కాంగ్రెసు సోవియటు అధికారమును ప్రకటింపబడెను.

అతని జీవితాశయమగు అంతర్జాతీయ [illegible] సామ్యవాద [illegible] మాస్కోలో అతని నాయకత్వమున ఏర్పడెను. కాని అతని శరీరమున [illegible] జరిగెను. అతని సిద్ధాంతముల [illegible] నెలలో అతను [illegible] తీవ్ర [illegible] జీవించి యుండెను [illegible] ప్రభుత్వము [illegible] అతని [illegible] ప్రభుత్వమునకు ప్రచారమునకు [illegible] ముగా [illegible] ప్రచారముగ [illegible].

(కాంగ్రెస్)

అమ్మకమునకు మంచిభూమి

హిమాయత్ సాగరు ప్రాజెక్టు క్రింద

(1) 10 ఎకరములు (5 ఎకరములు తరి, 5 ఎకరములు ఖుష్కి) హైదరాబాదునకు పడమర 8 మైళ్ళలో [illegible] గ్రామములో వున్నది. ఖరీదు ఎకరము 200 రూ॥ [illegible] రూ॥ 2000 [illegible] చాల బాగున్నది.

(2) 12 ఎకరములు, (7 ఎకరములు తరి + 5 ఎకరములు ఖుష్కి) హైదరాబాదునకు, సికింద్రాబాదునకు 5 మైళ్ళ దూరమున యున్న [illegible] గ్రామములో [illegible] క్రింద వున్న [illegible] ఎకరము 12[illegible] రూ॥ 1,500

(3) (40 + 80) మొత్తము 120 ఎకరముల ఖుష్కి భూమి [illegible] లలో, [illegible] 4 మైళ్ళ దూరమున యున్న [illegible] గ్రామములో [illegible] ఖరీదు ఎకరము 80 రూ॥ [illegible] 7000

[illegible] కొనదలచినవారు [illegible] లో [illegible]

శ్రీ [illegible] నాయుడు

5112 [illegible],

సికింద్రాబాదు

మాంసాహారము

శాస్త్రీయము

II

మాంసాహారమును నిరసించుటకు గల హేతువులు యెట్టి కారణమని యిదివరలో దెలిపియుంటిని. ఆరోగ్య మాత్రముల బట్టికూడ మాంసాహారమును విసర్జింప వచ్చును.

ఆహారము

ఆహారమన గానేమి? దేనిని తినినచో క్షీణించి పోవుచున్న మాంస కండరములకు పుష్టికలుగునో, ఏది జఠరాగ్నికి ఆహుతి నొసగి శరీర చలనమునకు కారణభూతమగునో అది యాహారము. ఒక ప్రాణి ఆరోగ్యముగ నుండవలెనన్న, యది తిను యాహారము. ప్రోటీను, కార్బోహైడ్రేటు, క్రొవ్వు, ఉప్పులు, మొదలగు పదార్థములను గలిగియుండవలెను. ఇది అనాదినుండియు నమ్ముచున్న మాత్రము. కాని నవీన పరిశోధన వలన ఈ పదార్థము లున్నంత మాత్రముననే ఆహార మారోగ్యకరమైన దనియు, శరీరమునకు పుష్టిని, బలమును ఇచ్చుననియు జెప్పవీలు లేదని తేలినది. వీనితోబాటు "విటమిన్సు" అనబడు పదార్థము లున్నచో ఆహారము పరిపూర్ణమైన దగునని నిర్ధారణ చేయబడినది.

ఆహార పదార్థముల వ్యాపారము

ప్రోటీను పదార్థము అనుదిన జీవన వ్యాపారములచే క్షీణించి పోవుచున్న మాంసకండరములకు నవీనశక్తి నిచ్చుచుండును. జీర్ణమునకు కావలసిన ద్రవములు నొసగును. ఈ ప్రోటీను పదార్థము కోడిగుడ్డు మాంసము, చేపలు, పప్పులు; చిక్కుడు గింజలు మొదలగువానిలో సమృద్ధిగ నుండును. కార్బోహైడ్రేటులు శరీరములో అగ్ని, జీవశక్తి (Energy) పుట్టించుటకు కావలెను. ఈ పదార్థము పంచదార మొదలగు వానిలో, కూరగాయలలో నుండును. క్రొవ్వు ప్రోటీను కొంతవరకు ఆవశ్యకతను పూర్తి జేయును. కార్బోహైడ్రేటుకంటె ౧౨ రెట్లు జీవశక్తిని వృద్ధిజేయును. ఇది నూనెలు, నెయ్యి, వెన్న యున్న వానిలో నుండును. ఉప్పులు, దేహపోషణకు కావలసినవి. శరీరములోని వివిధ ద్రావకములలోనిది కలిసి మెలగుచుండును. సోడా, సాధారణపు ఉప్పు మొదలగువానిలో ఈ పదార్థములు గలవు. నీరు ఆహారములో ముఖ్యమైన అంశము. శరీరముయొక్క నూటికి ౭౦ పాళ్లు బరువు దీనిమూలముననే. అనాదినము శరీరమునుండి వివిధ రూపములుగ నూరు ఔన్సుల నీరు పోవుచున్నది. నీరు మనము భుజించు కూరగాయలు, వివిధ ద్రవపదార్థములలో నుండును. ఇదికాక విటమిన్సు ప్రత్యేక శారీరక శక్తులు అంగములు పోషణ కవసరము. ఇవి పాలలోను, వివిధ కూరగాయలలోను నుండును. ఈ వివిధ పదార్థములు, యుక్తమగు పాళ్లతో మన భోజనమున నుండినచేగాని ప్రశస్తమగు దేహదార్ఢ్యము, జీవశక్తి, మరుక దనము గలుగను.

ఆహార మెట్లుండవలెను

మెకెలీ యను సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుని లెక్కప్రకారము మనము భోజనములో—

ప్రోటీను...........	౪.౫౯	ఔన్సులు
క్రొవ్వు...........	౨.౯౬	,,
కార్బోహైడ్రేటులు...	౧౨.౨౬	,,

(౪.౫౯ అనగా ౪ ఔన్సుల ౫౯ శతాంశము అన్నమాట)

ఉండవలెనని సూచించుచున్నారు. ఇది ఆత్యుత్తమమగు ఆహార విధానమని యాతని సిద్ధాంతము. ఇది మాంసాహార మైనట్టి పదార్థములు, ఇంత ప్రమాణముతో సుమారు ౮౩ ఔన్సుల తిండిలో నుండును.

మాంసాహారా వశ్యత

కాని ౮౩ ఔన్సుల శాఖాహారములోని పదార్థము లింతవరకు ఉండవు మొత్తముమీద ప్రోటీను పదార్థము శాఖాహారములో తక్కువ. ఒకజాతి శరీర దార్ఢ్యము, ఆజాతి భుజించు ఆహారములోని ప్రోటీను పదార్థముమీద ఆధారపడి యుండును. ఈ ప్రోటీను పదార్థము కావలసినంత లేనిచో రోగములు ప్రతిఘటించుశక్తి, చిరకాలము పని జేయుగల ఓపిక, తగ్గిపోవును. ముఖ్యముగా బాల్యమున ఈ పదార్థము లోటుపడినచో, బాలుని పెరుగుదల మందగించిపోవును. శరీర పాటవము క్షీణించును! మరణము వరకు బలహీనుడై యుండును. కాబట్టి మాంసాహారము దేహ దార్ఢ్యమునకు ప్రశస్తమైనదనియు, దేహారోగ్యమునకు కొంతవరకైన అవసరమనియు కొందరు వాదించవచ్చును.

ఈ ప్రోటీను మాంసములో నెక్కువ గలదనుట నిజమే. కాని శాఖాహారములలోకూడ ఈ పదార్థము అంత లేకపోయినను కొంతవరకైనను గలదు. కాబట్టి ఏ శాఖలలో ఏ ప్రోటీను అధికముగ గలదో దానిని మనము ఎక్కువగ స్వీకరించినచో మాంసాహార ఆవశ్యకత యుండదని యుండదు. ఇక కార్బోహైడ్రేటులు, క్రొవ్వులు, విటమిన్సుగూర్చి చెప్పవలసిన లేదు. ఆ పదార్థములు ముఖ్యముగా మాంస సంబంధములు గాని పదార్థములలోనే ఉండును. కాబట్టి శాఖాహారుల భోజనములో ఈ పదార్థములు లోటు పడవు.

శాస్త్రీయ భోజనము

బి. యస్. గోస్ గారు ఒక బంగాళీ హిందువుడీ నిత్యము భోజనము గ్రహించ వచ్చునని పేర్కొని యున్నారు.

బియ్యము ...	౭	ఔన్సులు
గోధుమపిండి...	౬	,,
పప్పు.........	౪	,,
వెన్న లేక నెయ్యి...	౩	,,
చేపలు.........	౪	,,
కాయగూరలు...	౬	,,
పాలు..........	౧౧	,,

ఈ భోజనమే బాలాంతేకమంతటికి పనికివచ్చును. ఈ భోజనములో

ప్రోటీను......	౩.౫౩	ఔన్సు
క్రొవ్వు......	౩.౫౬	,,
కార్బోహైడ్రేటు...	౧౫.౬౫	,,

మెకెలీస్ గారి భోజనముతో, ఈ భోజనము సరిపోల్చి చూచినచో, యిందులో క్రొవ్వు, కార్బోహైడ్రేటు పదార్థము లెక్కువగనే యున్నవి. ౧.౦౬ ఔన్సుల ప్రోటీనుమాత్రము తక్కువపడినది. దీనిని ఇతర దినుసుల మూలకముగా సరిపుచ్చవచ్చును.

ఈ ఆహార విధానము, చేప లుండుటచే, శుద్ధ శాఖాహారులకు సరిపడదు. ౪ ఔన్సుల చేపలు తినివేయుటవలన ౦.౮౩ ఔన్సుల ప్రోటీను తగ్గిపోవును ఈ ప్రోటీనును ౪ ఔన్సుల చిక్కుడు గింజలు లేదా ౪ ఔన్సుల సొబ్బరు, లేదా ౪½ ఔన్సుల పెసరపప్పు మూలమున పూర్తి చేయవచ్చును.

ఈ విధమున ఆహారము భుజించువానికి శరీర దార్ఢ్యము, మానసిక మనోబదనము ప్రబలమై యుండును. కాని మన తమిళ స్నేహితులు అన్నము, సాంబారు, రసము తిండిగాని, ఆంధ్రుల మిరప కాయకారము ఆవకాయ పేరుగాని బలమైన ఆహారములు కానేరవు. కొందరు పాలుగల అన్నము తినుటకంటె స్వల్పపు గోధుమరొట్టె, పప్పులు శ్రేష్ఠము. ౭ ఔన్సుల అన్నములో ౦.౪ ఔన్సుల ప్రోటీనుమాత్రమే గలదు. ౭ ఔన్సుల గోధుమ పిండిలో ౦.౯ ప్రోటీను గలదు. ౭ ఔన్సుల పప్పు (కంది, పెసర చిక్కుడు వగైరా) లో ౧.౬౬ ఔన్సుల ప్రోటీనుగలదు. దాక్షిణాత్యుల బలహీనము, మందవదనము ఉత్తరదేశపు పఠాణీల దార్ఢ్యము, లావు పొడుగు ఈ భోజన భేదముల వలననే గలుగుచున్నది.

ఇట్లు శాఖాహారము ఆరోగ్య సూత్రబద్ధమై యుండవచ్చును ఇంతేకాదు. దీని మూలమున మాంసాహారములోని కొన్ని కీడులు తప్పును. మాంసాహారము కొంతవరకు ఉద్రేక (Stimulant) పూరితమయినది. అదియునుగాక దీని మూలమున కొన్ని ప్రమాదములుకూడ గలుగుచుండును. మాంసము విక్రయించు స్థలములు, వధశాలలు శుభ్రముగా లేకపోవుటవలనను, జీవముగల జంతువుల వధ్యమగుటవలనను, రోగ పీడిత జంతువుల వధింపబడుట, అనేక వ్యాధులు అను మాంసాహారులు పరియగుచుండును. ముఖ్యముగా వాడ తరగతుల మాంసమును, పాచిపోయిన దానిని వాడుటచే గొంతుపో బీదలకి ప్రమాద మెక్కువగలదు. వధశాలలు, మాంస విక్రయశాలలు మున్సిపాలిటీ నియోజితమై, పరీక్షలో లేనిచోట్ల యిట్టి హాని మరింత ఎక్కువ యుండును.

కాని శాఖాహారములవలన, మాంసాహారములోని ప్రత్యేక బాధలకు బదులుగ, దానిలోని కీడులకు దూరమై జీవించవచ్చును.

భారత శాసనసభ

ఫిబ్రవరి ౨౫ న భారతశాసనసభ సమావేశమయ్యెను. రైల్వేబడ్జెట్టు గ్రాంటులపై చర్చ ప్రారంభమయ్యెను.

రైల్వే డిపార్టుమెంటుల నివేదికలు

జోషీగారొక తీర్మానము నుపపాదించుచు రైల్వే డిపార్టుమెంటుల నివేదికలను శాసనసభ్యులకు పంచిపెట్టవలయుననియు, ఇతరులకు అమ్ముటకు కూడ ఏర్పాటు చేయవలయుననియు వాదించిరి. దీనికి అధికారులు సమ్మతించుటకు జోషీగారు తమ ఉపపాదనము నుపసంహరించుకొనిరి.

జరిమానాలు

జోషీగారు మరియొకటి నుపపాదించుచు రైల్వే ఉద్యోగులపై జరిమానాలు అధికముగ విధింపబడుచున్నవనియు, కలబడుటకన్న గారు ఉపపాదనమును బలపరచిరి. పార్సన్సుగారు ప్రత్యుత్తరమిచ్చుచు జరిమానాలు విధించుట అవసరమనిరి. వసూలైన జరిమానాలను ప్రత్యేకనిధిగ యేర్పరచి జరిమానాలు చెల్లించినవారికే లాభకరమగు విధమున ఉపయోగింపబడుచున్నదని పార్సన్సుగారు చెప్పిరి. జోషీగారు ఉపపాదనము నుపసంహరించుకొనిరి.

రైల్వేబడ్జెట్టునందలి 'రైల్వేబోర్డుడిమాండు' [illegible] డిమాండు ఎట్టి కోతలేక సంపూర్ణముగ ఆమోదింపబడెను.

పరిపాలన ఖర్చులు—౧-౨ కోట్లు

పిమ్మట ఆయువస డిమాండు పరిపాలనా ఖర్చుల డిమాండును సర్ జార్జి రేయినీగారు ప్రతిపాదించిరి. పరిపాలన ఖర్చులు ఒక కోటికన్న మించరాకూడదని విస్పష్ట చేయవలయునని చెప్పుచు [illegible] కోతను శేషయ్యంగారు ఉపపాదించిరి. కాని యది ఓడిపోయెను.

మూడవ తరగతి ప్రయాణికులకు సౌకర్యములు

దీనికై జోషీగారొక కోత నుపపాదించి ఇట్లు చెప్పిరి. ఒకటవ తరగతి రెండవ తరగతి ప్రయాణికులవల్ల కలుగు ఆదాయముకన్న మూడవతరగతి ప్రయాణికులవల్ల కలుగుచున్న ఆదాయము పదింతలు అధికముగ నున్నది. కాని వీరికి రైల్వేవారు ఎట్టి సౌకర్యములను కలుగజేయుటలేదు. మూడవ తరగతి ప్రయాణికుల వెయిటింగు రూములలో కూర్చుండుటకు బెంచీలు కూడ లేవు.

మూడవ తరగతి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించుటకై ఒక [illegible] వలయుననియు లేకున్నచో ప్రజలపక్షమునుండి ఈ విషయముపై విచారణ సలుపవలయుననియు కోరుచున్నాను.

సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు తీర్మానమును బలపరచుచు బొంబాయి రైల్వేసలహా సంఘసభ్యులు అకస్మాత్తుగ దూరముననుండు స్టేషనులకు వెళ్లి అచ్చటి లోపములను పరిశీలించి ఏర్పాటులకై కంప్లైంటు చేయుచున్నారనియు అందువల్ల లాభము కలుగుచున్నదనియు ఇట్టి ఇతర రైల్వేల సలహా సంఘముల సభ్యులుకూడ చేసిన బాగుండుననియు సూచించిరి. ఎక్కువ లగేజితో ప్రయాణము చేయుచున్నారను నెపమున ప్రయాణికులను బాధించుచుండి దించి వారి ప్రయాణమునకు అడ్డుపెట్టుటను సర్ ఠాకూరుదాసుగారు ఆక్షేపించిరి.

ప్రభుత్వసభ్యుని ప్రత్యుత్తరము

సర్ జార్జి రెయినీగారు చర్చకు ప్రత్యుత్తరమిచ్చుచు ఇట్లు చెప్పిరి. ఈ చర్చ సందర్భమున గావింపబడిన సూచనల నన్నిటిని శ్రద్ధగ పరిశీలింప వాగ్దానమొసగుచున్నాను. కాని ఇందులకు ప్రత్యేక విచారణసంఘము నేర్పరచుట అనవసరము. సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు సూచించిన విధమున బొంబాయి రైల్వేసలహా సంఘసభ్యుల ప్రవర్తనమును ఇతరులు ఆదర్శముగ గైకొనవలెను. సామాన్ల బండ్లను ప్రయాణికులకొరకు ఉపయోగించు పద్ధతి అంతరించుచున్నది.

జోషీగారి ఉపపాదనము నిరాకరింపబడెను. డిమాండు మొత్తము సంపూర్ణముగ ఆమోదింపబడెను.

మూడవతరగతి రైలుచార్జీలు


మూడవ తరగతి రైల్వేచార్జీలను తగ్గింపవలయునని కోరుచు జోషీగారు మరియొక కోత నుపపాదించుచు రైలుచార్జీలు తగ్గిన ఎక్కువమంది ప్రయాణము చేయుదురనియు అందుచే రైల్వేవారి ఆదాయము అధికము కాగలదనియు చెప్పిరి.

డా. కె. ఆచార్యగారు ఇతరదేశములందున్న దానికన్న ఈ దేశమునందు రైల్వేచార్జీలు అధికముగ నున్నవనియు భారతదేశము బీదదేశమైనను ఇట్టి వ్యత్యాసముండుట న్యాయము కాదనియు రంగయ్యగారు చెప్పిరి.

పార్సన్సుగారు తీర్మానముపై మాట్లాడుచు ప్రస్తుత ఆదాయవ్యయముల ననుసరించి తమకు సాధ్యమైనంతవరకు రైల్వేబోర్డువారు చార్జీలను తగ్గించిరనియు అందుచే ప్రయాణికుల సంఖ్య అధికము కాగలదనియు ఉపపాదనముపై సమ్మతులు పుచ్చుకొనబడెను. అనుకూలముగ ౩౮ ప్రతికూలముగ ౬౧ ము సమ్మతుల నొసగిరి.

సమయము ౫ గంటలకు ఇట్టిచర్చకై నిర్ణయింపబడిన కాలపరిమితి అంతమొందుటచే అధ్యక్షుడు మిగిలిన డిమాండుల నన్నిటిని వోటుకు పెట్టిరి. అన్ని డిమాండులు ఆమోదింపబడెను.

సభ అంతటితో అప్రువల చేయబడెను.



వివిధ విషయములు

అఖిలభారత నిమ్నజాతీయ మహాసభ

ఈ సభ ఫిబ్రవరి ౨౫వ తేదీని ఢిల్లీలో ఎం. సీ. రాజాగారి (ఢిల్లీ శాసనసభ సభ్యులు) అధ్యక్షతలో సమావేశ మయ్యెను. అందీ తీర్మానములు గావింపబడెను.

౧ అన్ని రాష్ట్రములలోను గవర్నమెంటువారి కార్య నిర్వాహక మంత్రి వర్గములయందొక నిమ్న జాతీయుని కూడ కార్యనిర్వాహక మంత్రిగా నియమించవలెనని గవర్నమెంటువారికి మనవి చేయడమైనది.

౨ అన్ని పబ్లికు ఉద్యోగములందును నిమ్న జాతులకు కొంత నియామకమైన సంఖ్య ఉద్యోగములను గవర్నమెంటు యివ్వవలయును.

౩ రాష్ట్రములలోను లేబరు కమీషనర్లతో పాటు ఛీఫ్ ప్రొటెక్టర్సు (ప్రధాన సంరక్షకులు) అను ఉద్యోగులను కొందఱిని నిమ్నజాతులవారిని గవర్నమెంటు నియమించవలెను

౪ స్టేటు కౌన్సిలులో నిమ్నజాతీయ సభ్యుని యొకనిని నియమించవలయునని వైస్రాయిగారికి మొర.

౫ శ్వేతాసుచే రచించిన షమర్నామా అను గ్రంథమును మనుస్మృతి గ్రంథమును ప్రకటింపబడకుండా గవర్నమెంటువారు నిషేధింపవలయును

౬ అమరావతిలోని అంబదేవాలయములోనికిని ఇతర దేవాలయములలోనికిని నిమ్నజాతులవారికిని పోవ వ్యవలయునని ఆందోళన చేయుచు సాగింపబడుచున్న సత్యాగ్రహోద్యమములను ఈ సభవారు ఆమోదించుచున్నారు

౭ ఆయా రాష్ట్రీయ శాసనసభలలో కార్మికుల తెల్పున నిమ్నజాతీయ సభ్యులను ప్రతినిధులనుగా నియమించవలెనని గవర్నమెంటుకు మొర

శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మగారు

త్యాగరాజస్వామి వారి నిర్యాణమును జొందిన తంజావూరుజిల్లా తిరువయ్యారునందు మందిరాలయను నిర్మించి ప్రతియేటను స్వాములవారికి ఉత్సవము చేయు జరుపుచున్నది. అనుదినము పూజా పురస్కారాదులు జరుగుటకును స్వంత ధనమును వ్యయముచేసి మంచి యేర్పాటును చేసియున్నది. త్యాగరాజస్వామి వారి మందిరపూజాదులు శాశ్వతముగను జరుగుటకు విశేషమైన ద్రవ్యము గావలసి యున్నది. యాత్రికులనుండి ద్రవ్యము సార్జించి త్యాగరాజస్వామికి సమర్పించుటకు నాగరత్నమ్మగారు ఆంధ్రదేశ సంచారము సల్పుచున్నారు

మదరాసు శాసన సభ

అధికారేతర కార్యక్రమము

౨౬ వ ఫిబ్రవరి యందు యీ చట్టసభ కొలువులో దీ. బ. నరసింహా రాజాగారి యాజమాన్యమున సమావేశ మాయెను.

ఆంధ్ర విద్యాపీఠ చట్టము

ఈ చట్టసభను సవరించుట కొఱకు తీర్మానములు ప్రతిపాదింప నుండిరి కాని, తుదకే సమావేశమునకు ఎవరును తోడు మెయిపర్చిరి.

పండితులు

పండితులకును మునిషీలకును, ఇతర యుపాధ్యాయులతోడ సమాన వేతన సౌకర్యము నొసంగవలయునను బిల్లు మెలుకైన తెగ్గింపవలయునని సభ్యులనేకులు బాల కాలముగడు ఉత్తర పముమాడిరి. కాని తుదకా చర్చకు సమయము చిచ్చినప్పుడెల్లు పతిపాదింపరైరి.

జగ్గంపేట ఎస్టేటుబిల్లు

జగ్గంపేట సంస్థానమును అవిభక్తముగ నుంచుటకు ప్రతిపాదింపబడిన గొల్లపల్లి జమీందారుగారి తీర్మానము నంగీకరించు ఎడల చట్టము నెలకొనింపబడెను

టోలు గేట్లు

ఉత్తర హిందూస్థానము నుంచున్నట్లు లేని టోలుగేట్లు మనరాష్ట్రమునందు మాత్రము బీదసాదలకు రైతులకు ప్రాణ సంకటముగ నుండుటవలన వానిని తొలగించవలెను అని ఆవామయము [illegible] ఉభయ [illegible] తాముకరుగా రుపపాదించిరి

సానగల్లు రాజాగారు ఈ తీర్మానము నింతకు పూర్వమే తిరగటోసికొని నగరు ఆదాయలోపమును పూరించుటకు భూమిసిస్తు హెచ్చు చేయవలసి వచ్చునన్నది. కాని మిస్టర్ వి. వి. గిరిగారు రోడ్డు కౌన్సిల్ కమిటీవారు ఈ విషయము నాలోచించుచు చేయుచున్నారు. కావున వారి నివేదిక వచ్చు నంతవరకు వేచియుండ దగునని ప్రధాన మాత్యుడు సమాధాన మిచ్చెను.

దసకర్త్యాముసకు లైసెన్సు

దసకర్త్యాలకు మామూలుగ ప్రతి బుక్కాను కొంతమునందు వ్రికయించ బహుమండులు కలవ అజ్ఞానులకు వారి దీని గుణము తెలియక మునుపే మును ప్రబుముల పాలగుచున్నారు కావున దసకర్త్యాముకు లైసెన్సు యేర్పరచుట మంచిదని [illegible] అత్యమ్మగారు ప్రతిపాదించిరి. కాని అది విషయము లతో చేర్పవలసినదని మునుప్రకటన చేసి కొంత సర్దుబాటుగా రక్షణ మిచ్చియున్నారని [illegible] గారు నొడివిరి

గ్రామ పోరంబోకులు

గ్రామ ప్రాంతములందున్న పోరంబోకు భూములను మునసబులు స్థానిక సర్కారుల యధీన మొనరింపవలయునని గొల్లపల్లి జమీందారుగారు ప్రతిపాదించిరి. ప్రభుత్వ మీ విషయమును గమనించుచున్నట్లు ప్రధాన మంత్రిగారు తెలియజేసిరి.

ఆది ద్రావిడులకు వృత్తి విద్యా ప్రబోధము

ఆది ద్రావిడ ప్రాథమిక విద్యాలయములకు కొంత మెరకభూమిని కొంత పల్లపుభూమిని వచ్చునట్లు కుండ నొసంగి, జలగొట్టు, బావి మున్నగు సౌకర్యములు ఏర్పాటుచేసి, బాలురకు ప్రాథమిక వ్యవసాయిక విద్యా ప్రబోధ మొనరించవలెనని సహజానందస్వామి కోరినదానిని మునుస్వామి పిళ్లెగారు ప్రతిపాదించిరి

పిళ్లెగారు ఒక జిల్లాబోర్డు అధ్యక్షులే కావున స్వామి ప్రయత్నమును ముందుగ తమ జిల్లాలోనే పరిశోధించి చూడవచ్చునని ప్రధానామాత్యులు చెప్పెను కాని, ప్రభుత్వ మీ విషయమును గమనించుచున్నారని మొదలుగారు చెప్పిరి.

దేవాలయములు

మసీదులయందువలె దేవాలయముల యందు వాయిద్యముండుటకు విశ్వాసము దేశమునకు క్రమక్రమముగ తీవ్రమై పరిణమించుచున్నది. సరుకులోక్యాటి మాలకొక్యాటిగ క్రొత్త క్రొత్త దేవాలయములు మసీదులు ప్రబలమగుటచే ప్రజలకు ఆందోళన మధికమగుచున్నది. ఈ విపరీతమును వారించుటకు ఇటుపై దేవాలయాదులను మాతనముగా నిర్మించుటకైనను, అభివృద్ధి పరచుటకైనను జిల్లా కలెక్టరు యొక్క సమ్మతము ముందుగ పొందవలయునను తీర్మానమును బెజవాడ రామచంద్రారెడ్డిగారు ప్రతిపాదించిరి. క్రైస్తవ దేవాలయముల విషయమును తెలిపెట్టనవసరము లేదని అప్పుదస్వామి ముదలియారుగారు చెప్పిరి. మలబారులో ఇట్టి నియమము నింకనూ సమంజసముగ నిర్వహించ వలసియున్నది. అందు నిబంధనలను దూరపరచ లేము కాన నిచట మాత్రము కొట్టివేయవలయునని టి. ఎస్. కృష్ణస్వామి గారనిరి. ప్రభుత్వ మీ విషయమునందు విధించదగిన నియమములు నమలుపరచి యున్నారని మంత్రి ఆరోగ్యస్వామి మొదలియారుగారు చెప్పగా యీ ప్రతిపాదన ముపసంహరించుకొనబడెను

తుంగభద్రా ప్రాజెక్టు

దత్త మండలముల ఇరిగేషను కమిటీవారి సఫారసు చొప్పున తుంగభద్ర నదకు ఆనకట్టించు పని శీఘ్రముగ ప్రారంభించవలయునను శివరావుగారి తీర్మానము మామోదింపబడెను

౫వ తేది దినచర్య

౫వ తేదిని ౧౧ గంటలకు సమావేశమైనపుడు [illegible] సభ్యులు ప్రశ్నలు [illegible] సభ్యుడు ౧౯౩౫-౩౬ సంవత్సరపు [illegible] బడ్జెటు సభ్యులకు సమర్పించి ప్రసంగించెను ౧౯౩౪-౩౫ సంవత్సరమున ౧౬ కోట్ల ౬౭ లక్షల ౨౩ వేల రూ॥ ఆదాయము, ౧౬ కోట్ల ౭౨ లక్షల ౭ వేల రూ॥ వ్యయము [illegible] ౫౬ లక్షల ౫౦ వేలు రూ॥ ౧౯౩౫-౩౬ సంవత్సరమునకు ౧౬ కోట్ల ౩౩ లక్షల ౩౩ వేల ఆదాయము వచ్చునని అంచనాల వేసిరి. వ్యయము ౧౬ కోట్ల ౫౩ లక్షల ౫౭ వేలగునని [illegible] లోటు ఆదికముగ నుండును కావున నిల్వలోనుండి [illegible] లక్షల [illegible] వేలు తీసుకొనిన చాలును. ఇంకను నిల్వలోనుండి ౩౫ లక్షల [illegible] వేలు తీసుకొని, ఇతరములను పూరించిన లోటు తీర్చిన ఏమీ [illegible] ౫౦ లక్షల ౫౦ వేలు మాత్రమే నిలువయుండును. సామాన్యులు ప్రెసిడెంటు నరసింహ రాజాగారు సైమను సప్తమ సమావేశము [illegible] పదచ్యుతులు కలిగించిరి

మంగళ వారము కాముదహనముండుటచే బుధవారము పత్రిక వెలువడదు.

గో. ప. సం.

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర ఫాల్గుణ శు [illegible]

శనివారము

మూడవ తరగతి ప్రయాణీకులు

ఉన్నవారి కందఱు పెట్టుదురు. అయ్యలెన్నను, అమ్మలెన్నను, బంధువులెన్నను, మిత్రులు పెట్టుదురు; నోటికి ప్రభుత్వమువారు కూడ ప్రాముఖ్యింతురు. కాని లేని వారిని అడుగువారెవ్వరు లేరు. మనో నిరాశ చేసెడి వారెవ్వరులేరు. ప్రభుత్వమువారు మూడవ తరగతి రైల్వే ప్రయాణీకుల కష్టములను పరిశీలించు కార్యకలాపముకూడ నిర్లక్ష్యమున్నది.

మూడవ తరగతి ప్రయాణీకుల ఇబ్బందులు మూడుగా విభజింపవచ్చును. అందు మొదటిది రైల్వే చార్జీలు. గత పది సంవత్సరములలో రైల్వే చార్జీలు క్రమముగా హెచ్చిపోయెను. ఇది ప్రయాణీకులకు, ముఖ్యముగా మూడవ తరగతి ప్రయాణీకులకు గొప్ప కష్టము కలిగించెను. ఫ్రాన్సు, జెర్మనీ, ఇంగ్లండు, మున్నగు దేశములకంటె మన దేశము బీదదేశము. మన దేశమున సుమారు ౧౦ కోట్లమంది తిండిలేక బాధపడుచున్నారని మొన్న మొన్ననే శాసనసభలో లాలాలజపతిరాయిగారు ప్రకటించిరి. అయినను ఇతర దేశములన్నిటిలో కంటె మన దేశమున రైల్వేలలో సౌకర్యములు తక్కువగ నున్నను, చార్జీలు మాత్రము ఎక్కువగ నున్నవి. ఇది మన దురదృష్టము. కాని ప్రభుత్వము వారీ కష్టమును తొలగించుటకు ప్రయత్నించకుండుట శోచనీయము. ౧౯౨౬-౨౭ సంవత్సరమున రైల్వే వలన ౧౨ కోట్ల ౭౫ లక్షల రూపాయలు లాభము కలిగినది. ఇది పూర్వపు సంవత్సరముకంటె ౩ కోట్ల ౭౫ లక్షలధికము. అందుచే నార్తు వెస్టర్ను, ఈస్టు ఇండియను, గ్రేటు ఇండియను పెనిన్సులారు రైల్వేలలో చార్జీలు కొంతవఱకు తగ్గింతురట. తక్కిన రైల్వే కంపెనీలలో చార్జీలను తగ్గించు ఉత్తర ప్రత్యుత్తరములు మాత్రము జరిగెనట. కాని ఈ ఉత్తరముల వలన నెట్టి లాభమును గలుగదు. ప్రభుత్వము వారు ప్రత్యేకముగ నీ విషయమై శ్రద్ధ వహించి కంపెనీలవారికి ఒత్తిడి కలిగించినగాని ఎట్టి ప్రయోజనము నుండదు. అదియునుగాక పైమూడు రైల్వేలలోను ౫౦ మైళ్లకు మించిన ప్రయాణములకు మాత్రమే మైలుకు ౪ పయిసలవంతున తగ్గింతురు. కాని ఇది బీదలకు, కర్షకులకు ఉపకారింతి కానేరదు. వారి ప్రయాణములు సర్వసామాన్యముగా ౫౦ మైళ్లలోపునే యుండును. అట్టి తక్కువ దూరపు ప్రయాణముల వలన వారికెంత మేలుగలుగుట లేదు.

ప్రయాణీకుల కష్టము రైల్వే ఉద్యోగులవలన సంభవించుచున్నది. టిక్కెటు కలెక్టర్లు, టిక్కెటు కలెక్టరులు, స్టేషను మాస్టరులు అనేక విధములుగా బాధించుచున్నారు. [illegible] కుటుంబములు తీర్థయాత్రలకు పోవునప్పుడు, వారికి సౌకర్యముగా ఒక కంపార్టుమెంటునో, సగమో, ఏర్పాటు చేయుట కొన్ని యోజనలు పనులు. టికెటును స్లాటుకు వారము నిరాకరించుచున్నారు, అనేకులు డబ్బు ఇచ్చుకొనిరున్నారు. టిక్కెటు వేసు పరిశీలించునపుడు టిక్కెటును వారలే కోరవలెను. వారి ని జోన్లు ప్రయాణీకులను ఎక్కువ సామానున్నదని వీరిని, మఱియొకసందర్భములో, వారి ప్రయాణమును నాటంకము కలిగించుట కొన్ని సందర్భములలో కలుగుచున్నది. ఇటువంటి సందర్భములలో టిక్కెటు కలెక్టరులు, స్టేషను మాస్టరులు మొదలగు వారు ఇట్టి ప్రవర్తనము వహించుచుండిరి. నిందితులను శిక్షించుటకుగాను ఒక విచారణ సంఘము స్థాపించవలెనని జోషీగారు కోరిరి. ఈ చర్యలను శ్రద్ధతో పరిశీలింతునని వాగ్దానమొసగెను, ఇట్టి సంఘము నవసరమని రైల్వే అధికారి చెప్పెను. ఈ వాగ్దాన మెంతవఱకు నెఱవేర్తురో చూడవలసి యున్నది.

మూడవది ప్రయాణీకుల సౌకర్యములకు సంబంధించినవి. మొదటి, రెండవ తరగతి ప్రయాణీకుల నుండి వచ్చుడబ్బుకంటె మూడవ తరగతివారి నుండి వచ్చుడబ్బు పదిరెట్లు అధికముయినను, రైల్వేవారు వీరి సౌకర్యమును పాటించుటలేదు. తగినన్ని పెట్టెలుంచక పోవుటచేత, సుఖముగా కూర్చుండుటకు కూడ తావుదొరకుటలేదు. స్టేషనులో మంచి నీటి వసతిగాని, మరుగుదొడ్డి సౌకర్యముగాని సరియైనవి లేవు. తినుపదార్థములు, పె[illegible] అమ్మెడి సామానులు, ఎంత అశుభ్రముగ నుండునో అందఱికీ అనుభవమే. ఇట్టి హీనమైన స్థితులను చక్కబెట్టుటకు రైల్వే మంత్రి గారట్టి యేర్పాటును చేయుదురని సానుభూతి మాత్రము కొంత తెలుపుచు ప్రకటించిరి. కాని దీనివలన గలుగు లాభ మేమి?

నిజాం రైల్వేలో గూడ పైన చెప్పినట్టి ఇబ్బందులు గలవు. బెజవాడనుండి హైదరాబాదు లోపల ప్రయాణము చేయువారికి, నోరెండి ప్రాణము పోయినను, అనేక స్టేషనులలో గుక్కెడు మంచినీళ్లు దొరకుట దుర్లభము. సికిందరాబాదు స్టేషనులో ప్రయాణీకులు ఎంతలో మూటలు మోతకు [illegible] స్థలము లేమివలన మిక్కిలి బాధపడుచుందురు. టిక్కెటు కలెక్టరులు జులుము అందఱికీ తెలిసినదే. అన్ని రైల్వేలకంటెను ఈ రైల్వే కంపెనీవారికి లాభమెక్కువగా నున్నది. కాని రైల్వే చార్జీలలో చిల్లి గవ్వయైనను తగ్గించుట లేదు. దీనిగూర్చి ప్రభుత్వమువారు కొంతలో కొంత శ్రద్ధ వహించినగాని ఈ స్థితి మారదు.

కృతజ్ఞత

గద్వాల సంస్థానాధీశురాలు [illegible]

శ్రీమంతు మహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మగారు గద్వాల సంస్థాన పరిపాలకులు గోలకొండ పత్రికకు ౧౦౦ రూపాయలు చందాధనముగా అనుగ్రహించి యున్నారు. వీరి సహాయము వలన వీరి విద్యాభిమానము వెల్లడి యగుచున్నది. గోలకొండ పత్రిక పక్షమున వారికి వీరి ఘనసానుభూతికి అత్యంత కృతజ్ఞత దెల్పుచున్నారము.

సంపాదకుడు

ఒక్క మాట — పత్రికాధిపతులకు

ప్రేషకుడు

IV

నేను వ్రాసిన మొదటి వ్యాసంపై రేగిన చర్చవల్ల రెండో, మూడో వ్యాసం వ్రాయవలసి వచ్చింది. కాని వ్రాసేటప్పుడవి కేవలం చర్చకు సంబంధించేటట్లుగా ఉండకుండా, విషయ విజ్ఞాన పూర్ణంగా కూడా ఉండ దానికి తలపెట్టాను. కాని మా మాయాద్రాబాద విశేఖరినారు దాన్ని సాగనివ్వడం లేదు. వారు గోలీ గుండ్ల ఆటలో ఓడిపోయిన చిన్న పిల్లాయి మాదిరిసాగదోరక టంతో ఏమ్మో తిట్లు ప్రారంభించేను. వారి సౌందార్యానికి, సమాధానం చెప్పవలసి లేదు. అందువల్ల పత్రికల కార్యాన్ని మిగతా విషయాలను టూకీగా చెప్పి, విరమిస్తాను.

చిత్ర పటాలు

వార్తలు చూడ్డంతోనే ఆకర్షణీయంగా ఉండడానికి, చిత్రపటాలు ప్రకటిస్తారు. మాటలకంటె బొమ్మలు కొన్ని విషయాలను ఎక్కువ సూక్ష్మంగా విశద పరుస్తాయి. ఈ సూత్రం గ్రహించే అమెరికాలోని వార్తా పత్రికలు ముఖ్యమైన ఏవార్తనైనా పటాలు లేకుండా ప్రకటించవు. ఎవరో ఒక స్త్రీ చికాగో నగరంలో వంతెనమీద పోతూ, పోతూ, ఆత్మహత్య చేసుకోవానికి, నదిలో దూకితే, ఎవరో దారిపోయేవాడు విద్యార్థి ఒకడు వెంటనే దూకి పోయి, ఆమెను ఒడ్డుకు తీసుకొచ్చాడనుకోండి. ఆ రోజులోనే ఈ వార్తను విస్తారంగా, విశేషంగా, విశేష భాషతో ప్రకటిస్తారు. దాని ప్రక్కనే కొన్ని పటాలు ముద్రిస్తారు. మొట్టమొదట నదీ, వంతెన, వంతెనమీద పోతూ, దూకే విధంగా చూస్తూ ఉన్న నిలుచున్న స్త్రీ; ఆపైన, నీటిలో మునుగుతూ తేలుతూ ఉన్న ఆ స్త్రీపటం; ఆయనున్నట్లు ఎందరో తొందరగా ఈదుకొని పోతున్న విద్యార్థి; నడుమ మునిగిపోతున్న స్త్రీ జుట్టు పట్టుకొని ఈదుకొని వస్తున్న విద్యార్థి చిత్రం; కుడుపు ఒడ్డుమీద ఆసుపత్రిలో నున్న విద్యార్థి, దెబ్బ తిన్నట్లు ఉన్న స్త్రీ, ఉపచారాలు చేస్తున్న కొందరు స్త్రీలు, తొంగిచూస్తున్న జన సమూహం తో పాటు పెద్ద సంఖ్య దీనికలన ఏమవుతుందం ప్రశ్న కొనడానికి, ఆకర్షణ; తెలుగునాట వారి చదవడానికి ప్రోత్సాహం; చదువుతూ ఉన్నంతసేపు కౌతుకం; సవివరంగానూ విశదంగా విషయ్ముగ్రహణం జరుగుతుంది.

మహాత్మా గాంధీని నిర్బంధించారు జైలులో పెట్టేరనుకోండి. వెంటనే జైలులో ఇనప కిటికీల వెనక నిలుచున్నట్టు మహాత్ముని బొమ్మ ఒకటి చిత్రిస్తారు. దానిమీద "ఇనప ఊచలు గాంధీని ఆపగలవా?" యని పెద్ద అక్షరాలతో శీర్షిక వుంటుంది. ఇవ బంధించదగినదని యీ పటంగా ఎన్నిటినో ఎవరిమీదా? కాని అనిర్వచనీయమైన ఉద్యమాన్ని బంధించలేరు. దాని చేయలేము, నిర్బంధించలేము అని భారత స్వాతంత్ర్య సమర నాయకుడైన గాంధీ ఘోషిస్తున్నారు. గాంధీని అరెస్టు చేసి విచారణ కై జైలులో భారత ప్రభుత్వం వుంచి ఉన్నారు,—

ఈ విధంగా ప్రకటించడంతోనే అవార్తలోని భావ ప్రదేశం అంతా చప్పున బయటపడుతుంది. చదివే వాళ్ళలో ఆవేశం పుట్టిస్తుంది. వార్త ఒకటి పట్టినట్టుగా ఉంటుంది. వార్త ఎంతో రాణిస్తుంది.

సంపాదకీయం యొక్క ప్రాముఖ్యత

సంపాదకీయాలు ఎంతోకొంత దీర్ఘంగా ఎన్నదూ ఉండవు. అవి క్లుప్తంగాను, చురుకుగాను ఉంటాయి. రెండుకాలాల సంపాదకీయం కనబడడం అరుదు. ఇవి సాధారణంగా వార్తమీద వ్యాఖ్యలు. జనసామాన్యానికి తెలిసేట్లు ఉంటాయి గాని ఎన్నడు పాండిత్యముతో నిండిపోవు.

దేనికో దేశములో రోజు ముల్లా రేస్తారు:— మూలమూలల్లో జరుగుతున్న దుష్కార్యాలను, అధర్మ వర్తనలను, ప్రకటించి బహిరంగపరచి, ప్రపంచములో వ్యాపింపచేసి, ఈ దురంతాలను ఆట్టాంటి కార్యాలు ఇకమీదట జరగకుండా అభ్యంతరం చేయడంలోనే వారి పత్రికల శక్తి గలదు. కాని సంపాదకీయ పాండిత్యంలోకాదు. ఈ పత్రికలలోని వార్తల వలన ప్రపంచములో ఎవరికి కోపిచ్చిన్నా వారు రాజకీయ సమస్యలు, ఆర్థిక విధానాలు, సాంఘిక ఉద్యమాలను గూర్చి స్వంతంగా తాము అభిప్రాయాలేర్పరచుకొంటారు. ఇతరుల్ని వార్తలియ్యడమే పత్రిక పని. అభిప్రాయాలు నిర్ధారణ చేసుకోవటం చదువరుల పని.

భారత దేశము

ఈ వాదం పరిపూర్ణంగానే యున్నది. కాని ఈ పద్ధతిని మన దేశంలో ఎప్పుడు అనుసరించటం లేదు. ఇది ముఖ్యంగా పాటించడానికి తగిన పరిస్థితులు కూడ లేవు. మన దేశంలో చదువుతున్న వారు చాలా తక్కువ. చదువుకొన్న వారిలోను స్వతంత్రంగా ఆలోచించగల శక్తి లేని వారే ఎక్కువ. అట్టి వారికి ఒక సామాన్య విషయమన్నా అను దినజీవనం, నాటి రాజకీయ, ఆర్థిక, సాంఘిక జీవనంతో సన్నిహిత సంబంధం గలిగి ఉంటుంది. అందుకు మెలిసేసుకొని ఉంటాయి. రాజకీయ మార్పులనన్నీ, రాజకీయ సంఘంలో స్వయంగా పాల్గొనడమే ఎక్కువ. ప్రజల ఆదర్శాలు తెలుసుకొని, తెలియని విషయాలను గురించి స్పష్టమైన అభిప్రాయాలుంటాయి. వార్తలను తెలిసే మాత్రమే మనకు చాలదు. కాని మన దేశంలో వ్యక్తి జీవనానికి ప్రభుత్వానికి ఈ ఆశ్చర్య సంబంధం లేక పోవడం వల్ల, ప్రజలలో ఎవరు మట్టుకు వారు స్వతంత్రంగా ఆలోచించగల శక్తి తక్కువ. ఈ లోటు దీర్చడానికే పత్రికాధిపతులు సంపాదకీయాలు విపులంగా వ్రాస్తారు. ఇవి పత్రికలోని వ్రాతలన్నిటికంటె ముఖ్యమైనవి గాకూడా పరిగణించబడు తున్నవి.

సంపాదకులు

జాతీయ జీవనంలోని వివిధ శాఖలను గురించి పత్రిక శ్రద్ధ తీసుకొంటూ ఉంటుంది కొబట్టి, అన్ని విషయాలను గూర్చి అనేక సమయాలు, అవసరానుబట్టి సంపాదకీయం వ్రాయాలి. ఈ కాలం రోజుల్లో చిత్రకళను గురించి వ్రాయవలసి ఉంటుంది; రేపు స్త్రీ స్వాతంత్ర్యం; ఎల్లుండి శాసనసభలోని మిక్సనారుల చర్చ; ... (ప్రభుత్వ ఆర్థిక) వాణిజ్య విధానం (Free trade policy); ఇంకొక నాడు ఒక సంస్థానాధిపతి మార్పులను గూర్చి, ప్రాముఖ్యమైన ఉంటుంది. ఇవ్వన్నీ సంపాదకునికి తెలియని విషయం లేదన్న మాట. ఈ ఆసాధ్యమైన కార్యం గ్రహించే ఒక సంపాదకుడు సహాయం పెద్ద పెద్ద పత్రికలన్నీ నియమిస్తాయి. ఒక్కొక్క శాఖకొక్కొకరు, లేదా రెండు మూడింటికి ఒకరు-చొప్పున ఆయా విషయాలలో పరిజ్ఞానం గల వాళ్ళను నియోగిస్తారు. కొన్ని చిన్న చిన్న పత్రికల కార్య క్రమ వైశాల్యం సంకుచితము ఉంటుంది గనుక ఒకరిద్దరు సంపాదకీయాలు వ్రాసేవారితో పని జరిగిపోతూ ఉంటుంది. నిరికైన వివిధ విషయ విజ్ఞానం ఆత్యావశ్యకం అని వేరే చెప్ప నక్కరలేదు.

సంపాదకీయాలు ఎట్లా ఉండాలి

ఏ విషయంను గురించి వ్రాసినా దృఢంగా, స్పష్టంగా ఉండాలి. వ్రాసేవానికి తన అభిప్రాయము నిర్ధారణంగా, తేట తెల్లముగా ఉండాలి. చదివేవానికి విశదంగా, ఒప్పించేటట్టుగా, ఉండాలి. ఏ సమస్యనైనా విమర్శించేటప్పుడు, అది నేటి లోకానికి సంఘానికి, పరిస్థితులకు అన్వయించేటట్లు, లాభం కలిగేటట్లు ఉండాలి. ఇట్లా వ్రాయాలంటే సంపాదకుడికి వివిధ శాఖల విజ్ఞానం, విమర్శనా సామగ్రి ఉండాలి. తాను చెప్పదలచుకున్నది సూటిగా, సరళంగా, స్పష్టంగా నిరూపించాలి. శైలి మధురంగా ఉంటే, సంస్కారయుతంగా ఒకప్పుడు తీక్ష్ణం, ప్రేరణయుతంగా, ఒకప్పుడు గంభీరంగా, ప్రోత్సాహకంగా, ఇంకొక సారి హేళనతో, మరియొక సారి ప్రకరణా కలిగియుంటే ఉంటే, పాఠకులకు ఆవేశం కలిగిస్తూ, ఒక నిర్ణయం, దృఢమైన సంకల్పము, కలిగిస్తాయి. శైలి ఎంతో లాభకారియైనప్పటికీ, ముఖ్యంగా సంపాదకీయంలో కావలసినవి స్పష్టమును కలుగు ఆలోచన. [Clear thinking] ... నిజమైన విషయాలు [Facts]

వివిధత్వం

సంపాదకీయాల్లో వివిధత్వం [Variety] కనబడుతుండాలి. ఒకే విషయం గూర్చి ఎల్లప్పుడు వ్రాస్తూ ఉంటే చదివేవాళ్ళకి విసుగు పుడుతుంది. కనుక, విషయాలు బట్టి వ్రాస్తూ ఉండాలి. పత్రికా విధానాలు (Policy) మీద కొంతవరకిది ఆధారపడి ఉంటుందని నిజమే. ఒక పత్రిక కేవలం సామాజిక, వాజ్మయ విషయాలకో లేక ... రాజకీయ సమస్యలను గూర్చి వ్రాయనే కోవచ్చును. లేదా ప్రత్యేకంగా ముఖ్యంగా రాజకీయ, సాంఘిక సమస్యలకే పాటుపడ నిశ్చయించుకుంటే, వాజ్మయ సంబంధమైన సంపాదకీయాల్లో ప్రాముఖ్యమివ్వలేరు, వ్యాసాలతో ఆ వాజ్మయ కార్య పూర్తి చేస్తారు. ఏది ఎట్లా అయినా, నియమిత కార్యాల్లో వివిధత్వం చూపిస్తూ ఉండాలి.

అభివృద్ధి పథాలు

సంపాదకీయాలెప్పుడు అభివృద్ధి పథాలను చూపుతూ ఉండాలి. ఆధునిక ఉద్యమాలు, శాస్త్రాలు, విజ్ఞానము, గూర్చి ఏనాటి వివరములు తెలుసుకొంటూ, ప్రాచీనవిజ్ఞానము, సిద్ధాంతాలు, గూర్చి ఆధునిక పండితులు ఊరికే నావ్యనూతనాలు, కృషిఫలాలు మనకు సంపాదకీయాలు వ్రాయాలి. ఎప్పుడైనా కొత్త విషయాన్ని వివరిస్తూ నిరూపించేటప్పుడు, కేవలం వ్రాతప్రమాణాలు, సిద్ధాంతాలే ప్రమాణంగా తీసికొనకూడదు. ఆ విషయంలో ఆధునిక శాస్త్రజ్ఞుల కొత్త ఫలితాలు బయలుపడ్డాయో, దానిని పరిశీలించి మనకు ఒప్పించాలి. ఎప్పుడు ఏది వ్రాసినా, నేటి కాలానికి సమన్వయించుగా (Up-to-date) ఉండాలి.

పత్రిక ప్రాశస్త్యం

పత్రిక ప్రజలలో ధైర్యము, ఉత్సాహము పుట్టించుచుండాలి. ఏదైన అభివృద్ధి ఉద్యమము పట్ల ఆవేశము, దానిని పూర్తి చేయగలమనే ఆత్మవిశ్వాసము, కొంతసాహసము సమయంలో ప్రజల్లో పుట్టించాలి. ఇట్లా చెయ్యాలంటే దాని వ్రాతలో ముఖ్యమైనవి ధైర్యము, ఆత్మవిశ్వాసము, పట్టుదల వ్యక్తమవుతూ ఉండాలి. ఇట్లాంటి పదప్రాయాలలో సాధారం

ఊరకగా ప్రభుత్వం వారితో విరోధానికి పూనుకోవలసి ఉంటుంది. బ్రిటిషు ఇండియాలోనైతే శాఖలేను. అక్కడ ఏ పైన అంత ఆరాచకీయమైన ప్రాత్రికా స్వా సంపాదకుని పట్టుకొని ఖైదుచేయవచ్చు. కొరగాని శిక్ష విధిస్తారు. క్రొత్త సంపాదకుడు పత్రిక సాగ నిస్తాడు. కాని కొన్ని దేశీయ సంస్థానాలలో, ప్రభుత్వలక్షీమాత్రమైనసమ్మతికలిగించే వ్రాత, వార్త వ్రాసినా, అది సత్యమైన దైనప్పటికి, సంపాదకుని కచ్చతో తని విడిచెందక, పత్రికనే ఆపివేస్తారు. ఒక్క వ్రాతలోనే, ఒక విషయంలో నిజం తెలుపడానికై, పత్రిక యితర విషయాల్లో చేయగల సంవత్సరముల కొలది సేవ ఆగిపోతుంది. ఈ విషమ పరిస్థితులలో సంపాదకుడు తెలివితేటలతో ప్రవర్తించాలి. సాధ్యమైనంతమట్టుకు అవ్వా, బువ్వా రెండూ చిక్కేటట్టు ప్రవర్తించాలి.

పత్రికా నీతి

పత్రికకు కూడ ఒక నీతి ఉంటుంది. దాన్ని పట్టిఆదరిస్తూ ఉంటుంది. "ఢిమాంచెస్టర్ గార్డ్" అ పత్రికకు ౫౦ సంవత్సరాలు అధిపతిగా ఉన్న స్కాట్ గారు క్రిందినీతిసూత్రాలను ప్రతిపాదించారు.

ప్రతి సమస్యకు మంచి, చెడ్డ అనేరెండు రంగు లుంటాయని జ్ఞప్తియుంచుకొనుము. ఆరెండూ సంపాదించు.

"సత్యసంధతతో మెలగు. విషయాలన్ని సంగ్రహించు. పరిపూర్ణంగా సత్యమైన ఒక్కటే వార్త సూచనగను నిజమైన వానికంటె శ్రేష్ఠము. మర్యాదగాఉండు. ఋజుమార్గం అవలంబించు, సాహసంతో నిల్చు. అవసరకొట్టు కాని చూసి గొట్టకు.

ప్రతివానిలో కొంతమంచి యున్నదని నమ్మించు. అవమానించి బయటికీడ్వకు. అవసరంగా మాత్రము ఎవరి మనస్సునైనా నొప్పించకు.

ప్రతిమత విషయమునట్ల భక్తితో ప్రవర్తించు. పల్లెవాండ్ర అమాయకత్వము, పవిత్రభావములు, చెడగొట్టకుండా, ప్రతియింటిలో పత్రిక నిలుచునట్లు దానిని నడుపవలెనని నాకోరిక. ఇంతకంటె ఉత్తమమగు నీతి ఏర్పరచుట పత్రికకేగాదు, మనుష్యునికే సాధించ గలదా?

ఇతరములు

ఇదిగోలకొండా పత్రికలో భిన్నాభిప్రాయములుగల వారి కొరకు (కొంత వెలితైనా) వివిధ రీతులుండ వ్రాతలుండాలి, ముఖ్యంగా అందరికీఅభిరుచి కలిగించే హాస్యాలు ప్రకటిస్తూ ఉంటారు. కాని ఈ హాస్యాలు, అందరూ సులభంగా గ్రహించి, ఆనందించేట్టుండాలే గాని "ఇక్కడ హాస్యం ఉంది. నవ్వండి" అని తెలియడానికి నోట్సు వ్రాయవలసి వచ్చేటట్లు ఉండకూడదు. వెక్కిరింపు బొమ్మలు (Cartoons) కూడా యిట్లాగే ఉండాలి.

కొన్ని పత్రికలు చిన్నకథలు ప్రకటిస్తూ ఉంటాయి. పెద్దనవలలుకూడ ఒక్కొక్క ప్రకరణము చొప్పున ప్రతి సంచికలో ప్రకటిస్తూ ఉంటాయి.

ముగింపు

స్వప్రసిద్ధ పత్రికాసంపాదకుడగు డాక్టరు సుశీంద్రనాథ గారు యిట్లు వ్రాస్తున్నారు "వార్తా పత్రిక ఒక అపురూపమైన వినోదము (Luxury) కాదు. అది ప్రతివానికి ప్రతి దినావసరమైన వస్తువు. అది లేనిదే, దానివలన కలిగే లాభమే అది ఏవిధమైనదో తెలియుటకు కారణం. దాని జీవనం, దాని వేవ్యాపారమంతా ప్రజల ఆదరణమీద నే ఆధారపడి ఉంటుంది." ఈ మాటలను, ఎల్లప్పుడు దృష్టియందుంచుకొని మరి ప్రతి పత్రికాధిపతి పత్రిక నడపాలి. అప్పుడే ప్రజలలో ప్రబోధము, దేశమునకు శ్రేయము, తనవృత్తికి సత్ఫలితము లభిస్తుంది.

స్థానికవృత్తాంతములు

ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క ఎల్.ఎల్.బి. పరీక్షలు ౯ వ అమర్దాదు (౧౪ వ జూను) నుండి మొదలు కాగలవు. ప్రవేశపత్ర దరఖాస్తులు ౫ వ తీరు (౧వ మే) వరకు చేరవలెను.

బట్లర్ కమీషను ౧౫ వ మార్చివరకు హైదరాబాదునకు రానున్నదని "టైమ్సు అఫ్ ఇండియా" వలన తెలియుచున్నది.

మౌలానా షౌకతలీగారు "భారత స్త్రీల అదర్శము" ను గురించి, రేపు సాయంత్రము నాలుగు గంటలకు రిఫాహె ఆమ్ సమాజమందిరమున జరుగుచున్న స్త్రీల సభయందుపన్యసించెదరు. నవాబు మిర్జాసలీ గారధ్యక్షత వహించెదరని తెలియుచున్నది.

కేంద్ర సంఘ చతుర్థ సమావేశము మరల నారాయణపేట యందే జరుపుటకేర్పాటు జరుగుచున్నవి. ఇటీవలనే కీర్తిశేషులయిన, దామా అరబయ్య గుప్త గారు, (నారాయణపేట పర్లిక సంఘాధ్యక్షులు) సభను, జయప్రదముగా జరుపుటకై ౫౦౦ రూప్యముల వరకు వెచ్చింపనుద్యుక్తులై యుండిరట! మన నారాయణపేట సోదరులు, వారికీర్తి నిలబెట్టెదరని నమ్ముచున్నాము.

ఉస్మానియా విశ్వవిద్యాలయములు

ఒక కోటిరూపాయల మంజూరి మహోన్నత వహించిన మన ప్రభువుగారు ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనములకై "అడికిమెట్టు" అను స్థలమున కట్టుటకుగాను కోటకోటికి మించిన రొక్కమును మంజూరుచేసిరి. అడికిమెట్టు నగరమునకు, మూసీనదికి దూరమున, మరి హైదరాబాదు సికింద్రాబాదు మధ్యనుండును. ఇట్టి స్థలమును బెంగళూరు విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్ గెడెస్సు గారు సర్కారువారి కోరికపై విచ్చేసి నియమించి యుండిరి. ఒక వేయి ఎకరములను పండ్ల ఫలముల తోటలను వేయించి వ్యవసాయవిద్య గరపుటకుగాను ప్రదర్శనశాలకుగాను, వైద్యశాల మసీదు కట్టుటకుగాను ప్రత్యేకించిరి.

గుల్బర్గా టాస్కరుదొరగారి పర్యటనము

త్వరలో కర్నల్ ట్రెంచిదొరగారు గుల్బర్గాకు దౌరాపై వెళ్లుదురని వినుచున్నాము.

గ్రామ సమాచారములు

కుక్కునూరు

హరికథా కాలక్షేపము

గ్రామ ప్రముఖులగు శ్రీయుత విర్మల ప్రకాశ ప్రభృతుల ప్రేరేపణచే ఇటయూ ఫాల్గుణ శు ౭ మొదలుకొని ౨౦ రోజులవరకు పితాపురం వాస్తవ్యులు మహోత్కటికి ధ్రువాచల క్షేత్రమున శ్రీమద్ హరికథా కాలక్షేపములచే ఎల్లర నానంద పరవశుల జేసినట్టియు భాగవతార్ (బహ్మాణి) ప్రక్క సూర్యనారాయణ శాస్త్రిగారిచే సంపూర్ణ రామాయణము హరికథా కాలక్షేప మొనరింపబడెను. ఈ ప్రాంతమున నిట్టి మహాకార్యములు జరుగుటయు అరుదు జరిగినను వారును అరుదు భగవత్కృపచే తలపెట్టిన యిట్టి శుభసమయము చుట్టు ప్రక్కల గ్రామాదులవారు దయచేసి యీ హరికథా మృతమును గ్రోలి కృతార్థులయ్యెదరు గాక, ప్రతి దినము రాత్రి ౭ మొదలు ౧౦ గంటలవరకు కాలక్షేపములు జరుగుచుండును.

కంధార్

ఇచ్చట హిందూ వ్యాయామశాలలు మొదలగు వారి ప్రయత్నములు తుదికి ఆలీ జనాబు మంజూరు జంగు బహదూర్ గారి యాజమాన్య పరిపాలనమునందు సఫలములైనవి. భాద్రపద మాసమునుండి యూపబడిన శ్రీవారి మూర్తి యూరేగింపు మొన్న భాజా భజంత్రీలతో, భజన మేళములతో రాజ వీధులవెంబడి నిర్విఘ్నముగా జరుప బడినది. వేలకొలది హిందువులు యూరేగింపు నందు పాల్గొనిరి; మరియు ఆలీ జనాబు తాలూక్దారు గారు సాంగ్రేసు, జనాబు మొహమ్మదు సాహెబ్ పోలీసు, ఇన్స్పెక్టర్ సాహెబ్ ఖాయము ఆఫీసర్ సా॥ మొదలగు మహమ్మదీయాధి కారులుగూడ పాల్గొని యుండిరి. ఈ దేగింపు మొత్తముమీద నిర్విఘ్నముగనే జరిగిన వీరవిభ్రమము. కాని కొందరు నియమోల్లంఘ మర్యాదలు మార్గ మూరేగింపు [illegible] వ్యసాగిరి. కాని మొదటి కేవిధమగు హానియు గలుగ లేదు. మరియు రాత్రిపూట నొక దుష్ట్యోగి సోన్యాదులు వ్రాయించిన దొంక మహాధగవానిని "నీవేల సోన్యాయి వ్రాయించితివి" ని ముతని సోన్యాయిని లాగుకొనెను. ఫిర్యాదు చేసికొన తాలూక్దారు గారి విచారణ పరిశోధనపుని యాస్యసన మిచ్చిరి. పై నిరుద్యోగి పారిపోయినాడు. ఈరేగింపు సమయమున మహమ్మదీయుల సౌభ్రాతృత్వము మానుబడి యుండెను. ఇది సుధ్యాన మహమ్మదీయులు నైనను వారుకూడ రాలేదు. ఈరేగింపు జరిగిన తరువాత తాలూక్దారుగారి యాధిపత్యమున మ. రా. శంకర రావు ముకాజేకరు వకీలు మరియు మ. రా. శంకర రావు కొండేకరు వకీలుగారు హిందూ మహమ్మదీ యైకమత్యము విషయముపై నుపన్యసించిరి. సుగంధ ద్రవ్య తాంబూలాది పుష్ప హారాను అర్పింపబడిన తరువాత సభ ముగిసెను.

(నిజాం విజయ).

లైఫు ఇన్స్యూరెన్సు (జీవితబీమా)

పి. సూర్యనారాయణ శాస్త్రిగారు

లోకములో బద్ధతి ప్రకారము జీవనము చేయు [illegible]. కావుననే లోకమునకే రెండు విషయముల [illegible] బాగుగనున్నది. ఈభేద దృష్టియే జీవితముయొక్క ముఖ్య సూత్రములపైనను చలింప జేయుచున్నవి. కావుననే దేశమున సంచలనము, అశాంతియు, కల్లోలము ప్రబలముగా నుండును. ఏ వ్యవస్థ వలనయిన బాగుపడవలయునని సమ్మతి ప్రశాంతము యైన సమాన స్థితి పొందవలయును. కావున సార్థక ము జక్కబడవలయునని సమ్మతి సమాన స్థితికి రావ లయును. అనగా సమష్టి ఆర్థికము బాగుగుటకు వ్యష్టి ఆర్థికమువారికి [illegible]వలయును. అందులకు ప్రతిజాడు [illegible] స్వాయము [illegible] కొరకునిమ్మ [illegible] దేశ ప్రజాక్షే మము ననుసరించి జీవింపవలయును. తన బాధ్యతల [illegible] రొడ తన ధర్మములను గుర్తించి యితరులకు [illegible] కలుగునటుల నవయము గష్టము కలుగ కుండునటుల తన జీవితము గడుపుకొనుటయే నిజమగు రహస్యము. దేశము దారిద్ర్యముచే బాధింపబడకుండుటకు తన కుటుంబము దారిద్ర్యము పీడింపకుండ చేసికొనవల యును. అందులకే వైజ్ఞానికులను నీతిగులను చెప్పద వలయును. దేశమున స్వాతంత్ర్యము వ్యాపింపకుండ [illegible]డ కలుగులకు దన కుటుంబము జీవనానికి సౌఖ్యమును నంతివలయు స్వతంత్ర స్థితిని కలుగజేయవలయును. ప్రజ లందరు నైతికాభివృద్ధి యందుటకై తాను నీతి వర్త నుడై యితరుల నటుల దారి జూపించుచు జీవింప వలయును. ప్రజలు ధర్మపరులగుటకు తాను ధర్మాత్ము డను కావలయును. అటులనే దాను [illegible] శాంతుడను కావల యును, దాను దానశీలుడను కావలయును. నానైతికమైత్రి ప్రియుడను కావలయును. ఇటు లగుటకు దోడ్పడెడు మార్గము లెన్నియో గలవు. ఆ మార్గముల ననుసరించి నచో [illegible] క్రమముగా కష్ట స్థానము [illegible]లను. జీవిత బీమా స్థిరపడిన నాటినుండి కొంతయుయిన కలిగించును. అందుమూలముననే దీని యావశ్యకత మరియెను పై స్థితి గలిగించుటకు జీవిత బీమా కంపెనీల యొద్దను [illegible] ముందు దాని విధానమును గమనింప వలయును. సాధారణముగా బీమా పనిచేయుటకు సంస్థ (Companies) లేర్పడియుండును. అట్టివి స్వామ్య సంస్థలనియు (Proprietary Co) ప్రజా సంస్థలనియు (Mutual Co) రెండు విధములు. స్వామ్య సంస్థలకు కొందరు యజమానులుందురు. వారి వద్దను (Directors) లందురు. వనిపలనవచ్చి న లాభములలో కొంత పెట్టుబడి దారులకైన యధ్యక్షు లకు పోవును. రెండవ విధమగు ప్రజా సంస్థకు పె ట్టుబడిలేదు. బీమా చేయించుకొనిన పట్టాదారులే (Policy holders) దీనికి యజమానులు. లాభములన్నియు పట్టాదారులకే పోవును. వీనిలో శ్రద్ధా సులు నా బాధ్యతగల వారునయి పనిచేయువారుండ రు. కావున దరువు బయలుదేరు సంస్థలన్నియు మొ దటి రకముగానే యుండును. మనము జీవిత బీమా చేయించుకొనవలయునని మొదట మా ఘనిజేయు సంస్థయొక్క విషయ నివేదిక (Prospectus) నొకదానిని చూడవలయును. అందు మన కవసరమగు ముఖ్యములయిన సూచనలు పలువిధముల నిచ్చుచును. తరువాత వారు బీమా చేయించుకొను వారి యవసర ములబట్టి యేర్పరచిన పద్ధతులు (Plans) కన్పించు ను అందులో మొదటి యోగ్యమైన బీమా Whole Life Insurance పద్ధతి యుండును. ఇదియే ఇన్స్యూరెన్సు పుట్టిన నాటినుండి యున్న పద్ధతి. రాను రాను వేరొక పద్ధతి యవసరమగుటబట్టి ప్రవేశపెట్ట బడినది, ఇదియే గడువుబీమా (Indowment Insurance) యనబడును. సాధారణ బీమా ప్రకా రమొకడు తన జీవిత మూల్యమును నేను [illegible] లుగా నిర్ణయించుకొని పట్టా [illegible] సంవత్సర మునకొక కొంత సొమ్మున [illegible] జీ ల్లింపవలసి యుండును. ఆపైకము వయస్సు బట్టి తగ్గుచును హెచ్చుచునో యుండును. క్రమముగా నిరువది సంవత్సరములు మొదలు [illegible] బీమా చే యించుకొనుటకు యోగ్యమయిన వయస్సు, ఇరువది సంవత్సరముల యాడున బీమా చేసికొనిన వాడు [illegible] సొమ్ము చెల్లించవలసి యుండును. వయసు మించినకొల

నియు చెల్లింపవలసిన పైకి మొత్తమునకు ఏటేట చెల్లింపవలసిన యీ పైకమునకు కిస్తు (Premium) అనియు పేరు. జీవబీమాలో కిస్తులు ప్రతిసంవత్సరము చెల్లింపవలసి యుండును. కొందరు యెడల గడువు బీమా ప్రకారము మనకు కావలసిన గడువు పదియేండ్లో, ఇరువదియేండ్లో మొదలగు గడువు నిర్ణయించుకొన వచ్చును. కాని కిస్తులు చెల్లించుట కొంచెము కష్టమైనయెడల కొన్ని నియమములతో సమాన దేశములు గడువు దొరకును. ఇదికాక కిస్తులు మొదటి పద్ధతిలోని కిస్తుల కన్న తక్కువగా నుండును. ఈ కిస్తులు గడువు తీరినకొలదియు తగ్గును. ఎవరు స్వీకరింపబడియు నెమ్మదిగా చెల్లించి కొనగల దరఖాస్తు (Proposal) వ్రాసి పంపించి డాక్టరుచే పరీక్షింపబడవలయును. డాక్టరునకు ఆ సంస్థవారే యిత్తురు. మెడికల్ రిపోర్టును దరఖాస్తును సంస్థవారికి చేరగానే వారు గ్రహించి పట్టా జారిచేయుదురు. లేనిచో వారికి యే కారణముచే పద్ధతి మార్పుగాని గడువు సంగ్రహించిగాని మంజూరు చేయవచ్చును. దరఖాస్తు దారు తొలి కిస్తుగాని డాక్టరు ఫీజు గాని చెల్లించి యుంచుకొను. మంజూరైన మొదటి సంవత్సరము కిస్తుగాని దానిలో సగముగాని నాలుగవ వంతుగాని నెల కిస్తుగాని చెల్లించి పట్టా తీసికొన వలయును. అనాథ సంఘమును చెప్పుడు మరణించి నప్పుడు పట్టాదారుని వారసులకుగాని ప్రతి నిధుల కుగాని వ్రాసియిచ్చిన వారికిగాని వేయి రూప్యములు లేక పట్టాలో నిర్ణయింపబడిన మొత్తము యిచ్చుటకు సంస్థ వారు బాధ్యులు. గడువుమీద జీవించినయెడల వారు ఆ కాలపు నెలసరి వాయిదాలలో పట్టాదారుడే పొంద గలడు.

సులోచనములు

సుఖ జీవనమునకు మొదటి అలంకారవస్తువే ఈ ఒంగిన మీరెప్పుడైన మోదించితిరా? ఆకస్మికముగా దృష్టిలో గల దోషమునకైన నివారకమైన సాధనము తెలుసుకొనవలయును.

అవి మీ ఆరోగ్యమునకెంత హానికరమో ఆ కారణముచేతనే కన్నుల యొక్క దోషమువలన తలనొప్పి, జ్వరము, పైత్యము మొదలగు రోగము లను నివారించవచ్చును. ఈ రోగములనుండి ప్రమాదము లేకుండ మాయొద్ద సులోచనములు కొనుడు.

లాండన్ సులోచనములు కంపెని
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

విశేషములు

ఇండియావ్యథ

ఇండియాలో బ్రిటిషు ప్రభుత్వ పరిపాలనయందు ౩ కోట్ల మంది అంటు రోగములచే చనిపోవుచున్నారనియు, ౧౦ కోట్ల మంది తిండిలేక మాడుచున్నారు.

యూరపు స్వతంత్ర దేశములు

యూరపులో నేడు ౧౭ దేశములు రాజపాలనములో నున్నవి. ౧౫ దేశములు ప్రెసిడెంటు పాలనమునందున్నవి.

కండరములు

మనుష్యుని శరీరము ౫౦౦ కండరములున్నవట. మనకంటె ఎక్కువ కండరములుండునట. ఒక పురుగు శరీరమునందే ౪౦,౦౦౦ కండరములున్నవి.

చలి పోవుట

రీగాలో పోలీసువారు శీతకాలమున నిలబడి కావలికాయుటకు లోహములో చేసిన పాదములకు విద్యుచ్ఛక్తిచే ప్రసరింపజేసి వేడిగ నుండుటకు ఏర్పాటుచేసి కొన్ని చదరపు దళములు వెలికొల్పిరి. దానిలో వారు పాదములలో కాళ్లుపెట్టి నిలుచుందురు.

భాషలు

ప్రపంచములో రమారమి ౩౦౦౦ వివిధ భాషలను మాట్లాడుచున్నారు. వీటికి తగిన వ్యాకరణ విధులు తదితర వివరములున్నవి. ఇవిగాక అనేక ప్రదేశములయందున్న భాషలు నేటికిని వాడుకలో నున్నవి.

అగ్ని పర్వతమును మార్చుట

ఇటాలియాలో అగ్నిపర్వతమును శాశ్వతముగ నాశనమొనర్చుటకు ఎన్నుకొనబడి యున్నను త్రవ్వి అగ్నిపర్వతములో వేసి కప్పుచున్నారు. అందుకొనుటకు కారణమేమన్న గంధకపు ప్రదేశమును నాశనముచేసి గంధకపు నిర్వాహకులు నీకరగ్నాలో కాలిపోవుటకు సంవత్సరముల పాటు తగుల బెట్టినట.

గోడకు చెవులు

గోడకు చెవులున్నవను సామెత నేటికి సార్థకమైనది. గోడకు వ్రేలాడుచున్న బొమ్మకుగాని చిన్నపెట్టెకుగాని బ్రాకెట్టుకుగాని, ఇతరములగువాటికి గాని లోపలి చిన్న చిన్న ధ్వనిని పెద్దదిగా వినిపించునట్లు చేయు యంత్రమును బిగించి దానికి సన్నని తీగను గట్టి ప్రక్కగదిలోనికి గాని ఇంకొక గదిలోనికిగాని కొనిపోయిన మొదటి గదిలో ఎవరైనా మాట్లాడిన ఆ శబ్దము పెద్ద గొంతుకతో మాట్లాడినట్లు ప్రక్కగదిలోని వినవచ్చునట.

వెంట్రుకలు తెల్లనగుట

తలవెంట్రుకలు తెల్లబడుటకు కారణము వెంట్రుకలకు నల్లని రంగును ఇచ్చు తైలరక్తపు బిందువు లంతరించుటయే యని ప్రకృతి శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు.

సూర్య రశ్మి

మనకు ౧౫౦ లక్షకోట్ల సంవత్సరములవరకు సూర్యరశ్మి మనకు కల్గునని ఫ్రెంచి జ్యోతిశ్శాస్త్రజ్ఞులు తెలుపుచున్నారు. ఇదివరలో ౧ కోటి సంవత్సరములలో అంతరించునని. (ఆంధ్ర)

సైమను కమిషను

భారతీయులకు ఈజిప్టు సందేశము

సహాకారము సల్పుట జాతీయవృత్తితో తృప్తిజెందుట

ఈజిప్టుపత్రిక అల్ బలాగు జగలులు వార్తాపత్రికను ప్రతిక సైమను కమిషనును భారతీయులు బహిష్కరించుటను గూర్చి ఇట్లు సందేశము నందజేయుచున్నది.

సైమను కమిషను రెండవమిల్నరు కమిషనని ప్రస్తుత పరిస్థితులనుబట్టి పేరుపెట్టుచున్నారము. అన్ని విషయములందును సైమను కమిషను మిల్నరు కమిషనుగనే పేర్కొనవచ్చును.

ఈజిప్టు ప్రజలు సంపాదించిన హక్కులన్నియు మిల్నరు కమిషనును బహిష్కరించుటచే పొందగల్గినవి. ఈజిప్టుప్రజలు మిల్నరు కమిషనును ఆదరించిరేని ఈజిప్టుప్రజలకిది తెలుగనుండెడిది. ఈజిప్టు గ్రేటుబ్రిటనులో ఒక సామంత రాజ్యముగనే యుండెడిది.

అదే ప్రకారము మిత్రులు సయిమను కమిషను ఏర్పడినది. భారతీయులు సంపూర్ణముగ సయిమను కమిషనును బహిష్కరించిరేని వారికెంతయో లాభకరముగ నుండును. సయిమను కమిషను బహిష్కరింపబడెనా భారతదేశ మొక్కటే గాక ఆసియాయందున్న అన్ని దేశములు బహిష్కరణ ఫలితముచే బాగుపడును.

పూర్వము లేని ప్రాచ్యదేశముల ఇకముందట బ్రిటిషు నిరంకుశత్వమును సాగనీయరు.

సహాకారము సల్పిరేని భారతీయులకు తీరని నష్టము వాటిల్లును. భారతీయులు సైమను కమిషనును బహిష్కరింపరేని, బ్రిటిషు ఇంపీరియలిజమునకు లోనై బానిసలుగ నుండుటకు తృప్తిజెందిరని యర్థమగును.

[illegible]

REG No N 46

REG No M 2185

గోలకొండ పత్రిక
కార్యస్థానము హైదరాబాదు, దక్కన్
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౪

శ్రీయుత

STAMP

Printed and Published by K. Balakrishna Pillay at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn